బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

మ్యానిఫెస్టో విడుదల చేసిన ఎమ్మెల్యే రేగా కాంతారావు

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదల చేస్తున్న ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు టౌన్, అక్టోబర్ 24 : బీఆర్ఎస్ పాలనతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. సోమవారం విజయదశమి సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలనలో అన్నివర్గాలకూ లబ్ధి చేకూరేలా మ్యానిఫెస్టోలో నిర్ణయించారన్నారు. అన్ని వర్గాల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, తెలంగాణ ప్రజలందరూ నమ్ముతున్నారన్నారు. కులవృత్తులకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా ప్రణాళిక రూపొందించారన్నారు. మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేసి సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మ్యానిఫెస్టోలోని రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన కొత్త నిబంధన, మహిళా సాధికారత కోసం, సౌభాగ్యలక్ష్మి, స్వశక్తి సంఘాలకు సొంత భవనాలు, పేదల ప్రజల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి, రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం వంటి పథకాలను వివరించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో పోశం నర్సింహారావు, అడపా అప్పారావు, ఊకంటి ప్రభాకర్‌రావు, ముత్యం బాబు, కుర్రి నాగేశ్వరరావు, గుడిపూడి కోటేశ్వరరావు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, జాఫర్, నూకారపు రమేశ్, కృష్ణ, వట్టం రాంబాబు, సకిని బాబురావు, పాకల రమాదేవి, రమ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

అనంతరంలో 50 కుటుంబాలు పార్టీలో చేరిక

కరకగూడెం, అక్టోబర్ 24 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతిఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. సోమవారం మండలంలోని అనంతారంలో విప్ రేగా సమక్షంలో 50 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ.. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు బీఆర్ఎస్‌లోకి వెల్లువలా చేరుతున్నారన్నారు. పినపాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య, అక్కిరెడ్డి వెంకటరెడ్డి, అత్తె నాగేశ్వరరావు, సత్యనారాయణ, రాజబాబు పాల్గొన్నారు.

అడుగడుగునా అపూర్వ స్వాగతం

- పండుగపూట ప్రచార వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే హరిప్రియ
- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు
- ప్రభుత్వం చేసిన అభివృద్ధి, నూతన మ్యానిఫెస్టోతో ముందుకు

టేకులపల్లి : గుర్రు చూపిస్తున్న హరిప్రియానాయక్

టేకులపల్లి, అక్టోబర్ 24 : విజయదశమి పండగను పురస్కరించుకొని మండల కేంద్రం రామాలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించిన ప్రచార వాహనానికి ప్రజలు అడుగడుగునా అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా కుటుంబ సభ్యులు, నాయకులు, అభిమానులతో కలిసి ఎన్నికల ప్రచార రథానికి ఎమ్మెల్యే హరిప్రియ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామాలయం నుంచి దాస్‌తండా వరకు ర్యాలీగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దాస్‌తండాలో గ్రామ దేవతలకు, ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం టేకులపల్లి యూపీఎస్ పాఠశాల ప్రక్కన ఉన్న ఇస్త్రీ షాపులో దుస్తులు ఇస్త్రీ చేసి ఓటు అడిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సహకారంతో దాస్‌తండాలో ఎంతో అభివృద్ధి చేశానన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అన్నివర్గాలకు న్యాయం జరిగేలా ఉందని, ప్రజలందరూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. అనంతరం దాస్‌తండా పంచాయతీ పరిధిలోని సింగ్యాతండా, లచ్చతండా, రేగులతండా, మంగళతండాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఖైరిందు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శి బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్, బోడ బాలునాయక్, ముఖ్యనాయకులు బానోత్ రామానాయక్, బానోత్ కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, బానోత్ ప్రియాంక, దరావత్ బాలాజీనాయక్, బానోత్ పూల్‌సింగ్‌నాయక్, దళపతి శ్రీనివాస్, బానోత్ రవికుమార్, భూక్యా బాలకృష్ణ, జాలది అప్పారావు, మాలోత్ పూల్‌సింగ్‌నాయక్, చింత వెంకన్న, ఉండేటి బసవయ్య, కమ్మరి కిరణ్, భూక్య రాజా, బర్మావత్ శివకృష్ణ, జాటోత్ నరేశ్, మాలోత్ సురేందర్, పూస్నెం రాంబాబు పాల్గొన్నారు.

పేదలు, మహిళలకు పెద్దపీటపై సర్వత్రా హర్షం

- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం
- ప్రజలంతా బీఆర్ఎస్‌కే ఓటువేయాలనే ఆలోచనలో ఉన్నారు
- మళ్లీ అధికారంలోకి వచ్చేది కారే.. సీఎం సారే..
- బీఆర్ఎస్ వైరా ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అద్భుతం

కారేపల్లి : మాట్లాడుతున్న బానోత్ మదన్‌లాల్

కారేపల్లి, అక్టోబర్ 24 : బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టో అద్భుతంగా ఉన్నదని, అన్నివర్గాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారని వైరా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలనే విధానంతో తొమ్మిదన్నరేండ్లుగా పాలన సాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో నిలిచిందన్నారు. మన నిధులు మనకే అనే నినాదాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తూ రాష్ట్రంలోని ప్రతీ పల్లెను, బస్తీని సమగ్రంగా అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కారేనని మూడో సారి ముఖ్యమంత్రి కేసీఆర్ సారేనని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పథకాల లబ్ధి పొందని కుటుంబం అంటూ లేదని, వారి ఆశీర్వాదాలే మరోసారి బీఆర్ఎస్ గెలుపునకు శ్రీరామరక్షన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు గడప గడపనూ తట్టి ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటేసేందుకు కృషి చేయాలన్నారు. రెండు మూడు రోజుల్లో మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు సమావేశంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైరా ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, నాయకులు హన్మకొండ రమేశ్, ఉన్నం వీరేందర్, జడల వెంకటేశ్వర్లు, అడపా పుల్లారావు, మూడు జ్యోజి, జడల వసంత, బానోత్ కుమార్, జవ్వాజి శ్రీను, గౌస్‌పాషా, తాతా వెంకన్న, గద్దల వెంకటేశ్వర్లు, పేర్ల వెంకటేశ్వర్లు, మణికొండ నాగేశ్వరరావు, సామేలు, చెవుల చందూ ,ఆదెర్ల రామారావు, సోమందుల నాగరాజు, బానోత్ కోటి, మర్సకట్ల రోహయ్య, జుంకీలాల్, రమేశ్ పాల్గొన్నారు.

పత్తి రెడీ!

- ఈ నెల చివరినాటికి చేతికందనున్న తెల్లబంగారం
- సీసీఐ ద్వారా కొనుగోళ్లకు అధికారుల ఏర్పాట్లు
- జిల్లాలో నాలుగుచోట్ల కొనుగోలు కేంద్రాలు
- ఈ ఏడాది దూదిపంటకు జైకొట్టిన రైతన్నలు
- జిల్లావ్యాప్తంగా 2,00,525 ఎకరాల్లో పత్తి సాగు
- 1,22,224 మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ) : గత ఏడాది పత్తి పంటపై లాభాలు ఆర్జించిన రైతన్నలు ఈ ఏడాది సాగును గణనీయంగా పెంచారు. లక్ష్యానికి మించి పత్తిని వేశారు. తెలంగాణలో పండే నాణ్యమైన పత్తికి మంచి డిమాండ్ ఉంది. దీంతో రైతన్నలు పత్తిపైనే కోటి ఆశలు పెట్టుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2,00,525 ఎకరాల్లో పత్తిపంటను సాగు చేసి విక్రయాలకు సిద్ధమవుతున్నారు. ఈ ఏడాది అధిక వర్షాలు కురవడంతో పంటల సాగుకు వాతావరణం.. అనుకూలమైన నీరు పుష్కలంగా అందుతున్నది. వరి, పత్తిని ఈ ఏడాది అధిక విస్తీర్ణంలో సాగు చేయడంతో దిగుబడి అదేస్థాయిలో వచ్చే అవకాశాలు కనబడుతున్నాయి. వచ్చే వారంకల్లా కొన్ని ఏరియాల్లో పత్తి తీతకు రానుండడంతో సీసీఐ ముందుగానే కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తీసుకురానున్నది. ఈ నెల చివరికల్లా కొనుగోలు చేసేందుకు మార్కెటింగ్, వ్యవసాయ శాఖ ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసింది.

పత్తి దిగుబడి అంచనా

1,22,224 మెట్రిక్ టన్నులు

ఈ ఏడాది మంచి వర్షాలు కురవడంతో పత్తి పంట ఆశించిన స్థాయిలో దిగుబడి వచ్చే అవకాశాలు ఉన్నాయి. జిల్లాలో 1,22,224 మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. 144 శాతంపైగా పత్తి పంటను రైతులు సాగు చేయగా.. అదేస్థాయిలో దిగుబడి రాను న్నది. జిల్లాలో 1,39,598 ఎకరాల్లో పత్తి సాగు చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించగా.. అంతకుమించి 2,00,525 ఎకరాల్లో పంటను సాగు చేసి రైతులు రికార్డు సృష్టించారు. గత ఏడాది కూడా పత్తిపంటకు డిమాండ్ ఉండడం, ఈ ఏడాది అదునుకు వర్షాలు కురవడంతో రైతులందరూ పత్తి పంటపైనే ఆశలు పెట్టుకున్నారు.

ఈ నెల చివరి నుంచి కొనుగోళ్లు

ఈ ఏడాది పత్తి పంట బాగా వేశారు. అంచనాలకు మించి పత్తి సాగు అయ్యింది. ఇందుకోసం సీసీఐ నాలుగు చోట్ల కేంద్రాలను అందుబాటులో ఉంచింది. దళారులను నమ్మి మోసపోవద్దు. రైతులు తమ ఆధార్ లింకుతో జమ చేసుకోవాలి. రైతులకు గిట్టుబాటు ధరను రూ.7,020గా ప్రకటించింది. బ్యాంకు ఖాతాను ఆధార్ లింకుతో జమ చేసుకోవాలి. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

– నరేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి

ఆన్‌లైన్‌లో రైతుల పేర్లు నమోదు

పత్తి పంటను విక్రయించే రైతుల పేర్లు ఆన్‌లైన్ చేస్తారు. ప్రతి రైతు ఆధార్ నెంబర్‌తో బ్యాంకు ఖాతా నెంబర్ ఇవ్వడంతోపాటు వేలిముద్రలను ప్రామాణికంగా తీసుకుంటారు. దీని వల్ల ఎవరి పంటను వారే విక్రయాలు చేసుకునే అవకాశాలు ఉంటాయి. ఇందుకోసం మార్కెటింగ్ శాఖ నిబంధనలను ఖరారు చేసింది. విక్రయించిన పత్తి సొమ్ములు ఎప్పటికప్పుడు రైతుల ఖాతాల్లో జమ అవుతాయి.

జిల్లాలో నాలుగుచోట్ల కొనుగోళ్లు

పత్తిపంట విక్రయాలకు రైతన్నలకు ఎలాంటి లోటు లేకుండా అధికారులు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో నాలుగు సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే జిన్నింగ్ కాటన్ మిల్లుల వద్ద సంబంధిత యంత్రాంగాన్ని సిద్ధం చేశారు. జిల్లాలో మంజిత్ కాటన్ మిల్లు సుజాతనగర్, శ్రీలక్ష్మీ కాటన్ మిల్లు కారేపల్లి, శ్రీరామ కాటన్ మిల్లు అశ్వాపురం, అనుశ్రీ ఇండస్ట్రీస్ లక్ష్మీపురం ఏరియాల్లో రైతులకు అందుబాటులో ఉంచారు. ఇప్పటికే రైతులకు ముందస్తు అవగాహన కల్పిస్తున్నారు. విక్రయాలు జరుపుకునేందుకు పంటల వద్దనే తేమ శాతం తెలిపే యంత్రాలను అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన పత్తి కొనుగు కూడా జిన్నింగ్ మిల్లుల్లో ఏర్పాటు చేస్తున్నారు. పత్తి పంటకు ప్రభుత్వం మద్దతు ధర రూ.7,020 ప్రకటించింది.

అన్నింటా ఫస్టే



- పకడ్బందీ ప్రణాళికతో ఎన్నికల ప్రచారంలో అగ్రభాగాన బీఆర్ఎస్
- పార్టీ విజయానికి అభ్యర్థులతోపాటు శ్రమిస్తున్న ఇన్‌చార్జ్‌లు
- నియోజకవర్గాల్లో సమన్వయంతో ముందుకెళ్తున్న ప్రత్యేక కమిటీలు
- ఉమ్మడి జిల్లా కాంగ్రెస్‌లో ఇంకా కొలిక్కిరాని అభ్యర్థుల జాబితా
- ఆశావహులకు మద్దతుగా ప్రచారం చేయలేమంటున్న సీనియర్లు
- కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారయ్యేలోపే బీఆర్ఎస్ ఫస్ట్ రౌండ్ ప్రచారం పూర్తి

ఖమ్మం, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఉమ్మడి జిల్లాలోని పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ పక్కా వ్యూహంతో ముందుకెళ్తోంది. ఎన్నికల ప్రక్రియలో అన్నింటా అగ్రభాగాన నిలుస్తోంది. పకడ్బందీ ప్రణాళికలతో ప్రత్యర్థి పక్షాల అంచనాలను తలకిందులు చేస్తోంది. బీఆర్ఎస్‌కు తామే ప్రత్యామ్నాయమంటూ ప్రగల్భాలు పలికే కాంగ్రెస్.. ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాలో కేవలం రెండు నియోజకవర్గాలకు మాత్రమే అభ్యర్థులను ప్రకటించింది. ఎనిమిది నియోజకవర్గాల్లో కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఆశావహులంతా తామే అభ్యర్థులమంటూ ప్రచారం చేసుకుంటుండడంతో శ్రేణుల్లో గందరగోళం సృష్టిస్తోంది. అభ్యర్థుల ఖరారు కాని కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ప్రచారపర్వాన్ని అధికారికంగా ప్రారంభించలేదు. టికెట్ రేసులో ఉన్న నేతలు తప్ప కాంగ్రెస్‌లో ద్వితీయ స్థాయి నేతలు దూరంగా ఉంటున్నారు. అభ్యర్థులు ఖరారు కాకుండా ఆశావహుల తరఫున ప్రచారం చేయడానికి సీనియర్ నేతలు విముఖత చూపిస్తున్నారు. బీఆర్ఎస్ మాత్రం ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాలకు ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించింది. ఆగస్టు 21న పార్టీ అధినేత కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించిన మరుక్షణం నుంచే వారు ప్రచారపర్వాన్ని ప్రారంభించారు. ఇప్పటికే ఆయా నియోజకవర్గాల్లోని పట్టణాలు, గ్రామాలను ఒక రౌండ్ చుట్టివచ్చారు. శ్రేణులకు అందుబాటులో ఉంటూ వారు ఆహ్వానించే ఆత్మీయ సమ్మేళనాలకు హాజరవుతున్నారు.

ఇన్‌చార్జ్‌ల పూర్తిస్థాయి దృష్టి..

బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి తోడ్పాటుగా ఉండేందుకు, పార్టీ శ్రేణులను సమన్వయం చేసేందుకు, ప్రచార వ్యూహాలను రూపొందించేందుకు, అభ్యర్థులకు సహాయ సహకారాలు అందించేందుకు.. ఎన్నికల నిర్వహణలో ఆపార అనుభవం కలిగిన ప్రజాప్రతినిధులను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆయా నియోజకవర్గాలకు ఇన్‌చార్జ్‌లను నియమించారు. ఇప్పటికే వారు ఆయా నియోజకవర్గాలపై పూర్తిస్థాయి దృష్టి సారించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్.. ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థిగా తన బాధ్యతలను నిర్వర్తిస్తూనే మధిర నియోజకవర్గ బాధ్యతలను పర్యవేక్షిస్తున్నారు. ఒకప్పుడు ఖమ్మం నియోజకవర్గంలో వాడవాడలా పర్యటిస్తూనే.. తనను అభ్యర్థించి నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొంటున్నారు. ప్రభుత్వ రాజకీయ జిమ్మిక్కులకు చెక్ పెడుతూ ముందుకు సాగుతున్నారు. అదే సమయంలో తాను ఇన్‌చార్జ్‌గా ఉన్న మధిర నియోజకవర్గంపై పూర్తిస్థాయి దృష్టి సారించారు. అక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోసం తనదైన రీతిలో శ్రమిస్తున్నారు. ఇక కార్యకర్తలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న నేతలుగా పేరొందిన ప్రజాప్రతినిధులు పినపాక నియోజకవర్గాలకు బీఆర్ఎస్ తరఫున పోటీచేస్తున్న అభ్యర్థులే ఇన్‌చార్జ్‌లుగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్.. ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి తన బాధ్యతలను నిర్వర్తిస్తూనే మధిర నియోజకవర్గ బాధ్యతలను పర్యవేక్షిస్తున్నారు. ఒకప్పుడు ఖమ్మం నియోజకవర్గంలో వాడవాడలా పర్యటిస్తూనే.. తనను అభ్యర్థించి నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొంటున్నారు. ప్రభుత్వ రాజకీయ జిమ్మిక్కులకు చెక్ పెడుతూ ముందుకు సాగుతున్నారు. అదే సమయంలో తాను ఇన్‌చార్జ్‌గా ఉన్న మధిర నియోజకవర్గంపై పూర్తిస్థాయి దృష్టి సారించారు. అక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోసం తనదైన రీతిలో శ్రమిస్తున్నారు. ఇక కార్యకర్తలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న నేతలుగా పేరొందిన ప్రజాప్రతినిధులు సైతం రంగంలోనే ఉన్నారు. ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావులను తాము ఇన్‌చార్జ్‌లుగా ఉన్న నియోజకవర్గాల్లో పార్టీ విజయం కోసం అభ్యర్థులతో కలిసి శ్రమిస్తున్నారు. ఇక.. పాలేరు, కొత్తగూడెం నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులు, అభిమానులతో ఆత్మీయ సమావేశాలు, పోలింగ్ బూత్‌లవారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జ్ తాతా మధు.. ఆక్కడి బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావుతో కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్నారు. రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావులు సత్తుపల్లి, వైరా నియోజకవర్గాల్లో ఇప్పటికే ఒక దఫా పర్యటనలు పూర్తి చేశారు. పార్టీ శ్రేణులో నూతనోత్తేజాన్ని కల్పించారు. బీఆర్ఎస్‌పై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని, అభిమానాన్ని ఎన్నికల్లో ఓట్ల రూపంలో మల్చుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని దిశానిర్దేశం చేశారు. మధిరకు మరో ఇన్‌చార్జ్‌గా ఉన్న కొండబాల కోటేశ్వరరావు కూడా పార్టీ అభ్యర్థి రింగాల కమలరాజుతో రోజువారీ రాజకీయ పరిస్థితులను సమీక్షిస్తూ అనుసరించాల్సిన వ్యూహాలను రూపొందిస్తున్నారు. రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య విజయానికి తనదైన రీతిలో తోడ్పాటునందిస్తున్నారు. తన సంస్థలో పనిచేసే సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన ఉద్యోగులతో ఎమ్మెల్యే సండ్రకు మద్దతుగా హైదరాబాద్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఆవశ్యకతను వివరించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. అలాగే, అశ్వాపురంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు ఇప్పటికే జోరుగా ప్రచారం చేస్తున్నారు. పార్టీ ఇన్‌చార్జ్ రాయల శేషగిరిరావు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇక, పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డి నియోజకవర్గంలో తన ఎన్నికల ప్రచారాన్ని వేడెక్కించారు. ఒకవైపు అభ్యర్థి కందాల, మరోవైపు ఆయన కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారంలో ముందు భాగాన ఉంటూ జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తున్నారు.

సీఎం సభకు శరవేగంగా ఏర్పాట్లు

ఈ నెల 27న పాలేరు నియోజకవర్గంలో నిర్వహించే ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ తొలి ఎన్నికల ప్రచార సభకు సీఎం కేసీఆర్ రానుండడంతో ఆ సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి శరవేగంగా చేయిస్తున్నారు. కూసుమంచి మండలం జీళ్లచెరువు వద్ద ఉన్న సభాస్థలిని మంగళవారం ఆయన పరిశీలించారు. అలాగే, శాసనసభ నియోజకవర్గ అభ్యర్థులకు మరిన్ని సహాయ సహకారాలు అందించేందుకు పార్టీ ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఏడు శాసనసభ నియోజకవర్గాల సమన్వయ బాధ్యతలను పార్టీ సీనియర్ నాయకుడు ఆర్‌జేసీ కృష్ణకు పార్టీ అధిష్ఠానం అప్పగించింది. దీంతో ఆయన తన ఇతర సభ్యులతో కలిసి ప్రచారాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఈనెల 27, నవంబర్ 1, 5 తేదీల్లో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలేరు, ఇల్లెందు, సత్తుపల్లి, కొత్తగూడెం, ఖమ్మం నియోజకవర్గాల్లో పర్యటించనుండడంతో సభల విజయవంతంపై పార్టీ నేతలు పూర్తిస్థాయి దృష్టి సారించారు. కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లాలో అభ్యర్థులను ప్రకటించే నాటికే బీఆర్ఎస్ తొలి విడత ఎన్నికల ప్రచారం పూర్తవుతోంది.

ఖమ్మం : జమ్మిపూజ చేస్తున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

దమ్మపేట రూరల్ : ముష్టిబండలో బతుకమ్మతో ఎమ్మెల్యే మెచ్చా

ఇల్లెందు: జమ్మిపూజ చేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ

మణుగూరు టౌన్ : ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

విజయోస్తు..

- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వైభవంగా విజయదశమి వేడుకలు
- శమీ పూజ, రావణ దహనం కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పువ్వాడ, ఎమ్మెల్యేలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు
- దసరా సంబురాల్లో మునిగితేలిన ప్రజలు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సోమవారం విజయదశమి పండుగను ప్రజలు సంబరంగా జరుపుకున్నారు. ఉదయమే స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి కుటుంబ సమేతంగా ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేసి గోత్రనామార్చనలు చేయించుకున్నారు. సాయంత్రం శమీ శ్లోకం, జమ్మి చెట్టు వద్ద పూజలు, దుర్గాదేవి విగ్రహాల వద్ద హోమాలు, పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రావణ దహనం కార్యక్రమాన్ని తిలకించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు.

-ఖమ్మం, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/భద్రాద్రి కొత్తగూడెం (నమస్తే తెలంగాణ)

మణుగూరు టౌన్ : వేడుకలకు హాజరైన కార్మికులు, కార్మిక కుటుంబాలు

భద్రాచలం: దసరా మండపంలో శమీ వృక్షానికి పూజలు చేస్తున్న అర్చక స్వామి

రామవరం : జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న భక్తులు